ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



రాజన్న సిరిసిల్ల

5★★★ జిల్లా వార్తలు


బుధవారం 9 జూలై 2025

జిల్లాలో పాత కార్డులో చేర్చిన కొత్త లబ్ధిదారులు

మండలం	కార్డులు	లబ్ధిదారులు
బోయినపల్లి	2117	2819
చందుర్తి	2520	3327
ఇల్లంతకుంట	2733	3693
గంభీరావుపేట	3179	3997
కోనరావుపేట	1883	2610
ముస్తాబాద్	2886	4025
రుద్రంగి	1389	1844
సిరిసిల్ల	4719	6478
తంగళ్లపల్లి	2340	3163
వీర్నపల్లి	1025	1479
వేములవాడ రూరల్	1069	1387
వేములవాడ	2965	4098
ఎల్లారెడ్డిపేట	3167	4177
మొత్తం	31992	43097

'రేషన్' ఆశలు

- మీసేవ కేంద్రాల్లో కొనసాగుతున్న దరఖాస్తుల స్వీకరణ
- 14న లాంఛనంగా ప్రారంభించనున్న సీఎం రేవంత్‌రెడ్డి
- జిల్లాలో కొత్తగా 13,988 కార్డులు మంజూరు
- పాతకార్డుల్లో చేర్చిన లబ్ధిదారులు 43,077



జిల్లాలో కొత్త రేషన్ కార్డులు

మండలం	కార్డులు	లబ్ధిదారులు
బోయినపల్లి	1071	3137
చందుర్తి	819	2469
ఇల్లంతకుంట	851	2593
గంభీరావుపేట	911	2765
కోనరావుపేట	888	2787
ముస్తాబాద్	1498	4675
రుద్రంగి	79	244
సిరిసిల్ల	2632	8090
తంగళ్లపల్లి	1406	4258
వీర్నపల్లి	326	991
వేములవాడ రూరల్	629	1908
వేములవాడ	1403	4338
ఎల్లారెడ్డిపేట	1475	4368
మొత్తం	13988	42623

(ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల)

పేదల్లో రేషన్ కార్డుల జారీపై ఆశలు మొదలయ్యాయి. ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న దరఖాస్తు దారులకు ఊరటనిస్తూ సర్కార్ రేషన్ కార్డుల జారీకి సన్నాహాలు చేస్తోంది. ఇందులో భాగంగా తుంగతుర్తి నియోజకవర్గంలో ఈనెల 14న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లాంఛనంగా కార్డుల పంపిణీ ప్రారంభిస్తారు. ఇప్ప టికే దరఖాస్తులను పరిశీలించి ఎంపిక ప్రక్రియ కూడా పూర్తి చేశారు. దీంతో రాజన్న సిరిసిల్ల జిల్లాలో రేషన్ కార్డులు, కొత్త సభ్యుల చేర్పుల కోసం చేసుకున్న దరఖాస్తుదారుల నిరీక్షణకు తెరపడనుంది.

ఆరేళ్లుగా ప్రభుత్వాలు రేషన్‌కార్డులు విషయంలో లబ్ధిదారులను ఊరిస్తూ వెక్కిరిస్తూనే ఉన్నా యి. దరఖాస్తులు స్వీకరిం చడం, తర్వాత వాటిని నిలిపివేయడం సాధా రణంగా మారింది. రేషన్ కార్డుల జారీలో గత బీఆర్ఎస్ ప్రభు త్వం మాదిరిగానే కాంగ్రెస్ కూడా చేస్తుందనే విమర్శలు వచ్చాయి. కాంగ్రెస్ ప్రభుత్వం దాటవేసే ధోరణిపై అనేక ఆరోపణలు వచ్చాయి. గత సంవ త్సరం రేషన్‌కార్డుల జారీ విధి విధానాలపై సమీక్ష సమావేశం నిర్వ హించి డిజిటల్ రేషన్‌కార్డులు అందించాలని నిర్ణయించారు.

ఆచరణ లోకి రాలేదు. ప్రభుత్వపథకాలకు ప్రామాణికంగా రేషన్‌కార్డు ఉండడం తో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల పథకాలు, రూ500 సిలిం డర్ సబ్సిడీ, 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, రూ2 లక్షల వరకు రైతుల రుణమాఫీ ఇలాంటి పథకాల్లో లబ్ధి పొందడానికి ఇబ్బందులు పడ్డారు. ప్రభుత్వం తాజాగా రేషన్ కార్డుల జారీ చేపడుతుండటంతో ఈసారైనా కార్డులు వస్తాయని ఆశతో దరఖాస్తు దారులు ఉన్నారు.

● కొత్త లబ్ధిదారులు 74,615 మంది

కొత్త రేషన్ కార్డులకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది పంపిణీకి ఏర్పాట్లు చేస్తోంది. మరోవైపు మీసేవ ద్వారా దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ కూడా కొనసాగిస్తోంది. ప్రభుత్వం ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులను ఎంపిక చేసింది. జిల్లాలో ఇప్పటివరకు వచ్చిన 16775 దరఖాస్తులను పరిశీలించి 13988 కొత్త కార్డులకు మంజూరు ఇచ్చారు. కొత్త కార్డులో పరిధిలో 42623మంది లబ్ధిదారుల ఉన్నారు. దీంతోపాటు రేషన్ కార్డుల్లో చేర్పులు, మార్పుల కోసం 33616 కార్డుల్లో 45234 మంది తమ పేర్లను కార్డులో చేర్చడానికి దరఖాస్తులు చేసుకున్నారు. చాలా కాలంగా చేర్పులు, మార్పులు కూడా జరగలేదు. ఈసారి కొత్త కార్డులతో ..

మిగతా 8లో

నిందితుడిని కఠినంగా శిక్షించాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి

సిరిసిల్ల రూరల్, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : అంగన్‌వాడీ టీచర్‌పై అఘాత్యానికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించడంతోపాటు ఆమెకు మెరుగైన వైద్యచికిత్సలు అందించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి డిమాండ్ చేశారు. సిరిసిల్ల పట్టణం బీవైనగర్‌లోని అమృత్‌లాల్‌శుక్లా కార్మిక భవనంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్‌లకు స్కూటీలను అందించాలన్నారు. వీర్నపల్లి మండలం మద్దిమల్ల గ్రామ శివారులోని లోద్ది తండాలో అంగన్‌వాడీ టీచర్‌గా పని చేస్తున్న మాజోజు స్వరూప తన విధులను ముగించుకుని సోమవారం సాయంత్రం మద్దిమల్ల గ్రామానికి నడుచుకుంటూ వెళుతున్న క్రమంలో అదే దారిలో ఒక వ్యక్తి ఇంటి వద్ద దింపుతానని ద్విచక్రవాహనంపై ఎక్కించుకుని వెళ్లి గ్రామానికి కాకుండా మరోవైపు దారి మళ్లించాడన్నారు. గమనించిన స్వరూప కేకలు వేయడంతో అతడు వాహనాన్ని వేగం పెంచడంతో ఆమె వాహనంపై నుంచి దూకడంతో తలకు తీవ్ర గాయాలు అయ్యాయన్నారు. గాయపడిన స్వరూపను ఎల్లారెడ్డిపేటలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారని అన్నారు. అంగన్‌వాడీ టీచర్‌పై అఘాత్యానికి పాల్పడిన ఆ వ్యక్తిని కఠినంగా శిక్షించాలని, ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. గ్రామాల్లో గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు, చిన్నపిల్లలకు సేవలను అందిస్తున్న అంగన్‌వాడీ టీచర్‌లకు రాష్ట్ర ప్రభుత్వం భద్రత చర్యలు చేపట్టడంతో పాటు ప్రతి ఒక్క టీచర్‌కు స్కూటీలను అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ, నాయకులు సూరం పద్మ, జిందం కమలాకర్, సందుపట్ల పోచమల్లు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి

జర్నలిస్ట్ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు..

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

సిరిసిల్ల టౌన్, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : జర్నలిస్టు గరదాస్ ప్రసాద్ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హామీనిచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో గుండెపోటుతో మరణించిన జర్నలిస్టు గరదాస్ ప్రసాద్ కుటుంబు సభ్యులను మంగళవారం ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్ పరామర్శించారు. అనంతరం ప్రభుత్వం నుంచి రూ. 50వేలు, వ్యక్తిగతంగా రూ. 20వేలు జర్నలిస్టు ప్రసాద్ కుటుంబానికి ఆర్థిక సహాయం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రసాద్ కుటుంబానికి అండగా ఉంటామన్నారు. పిల్లల చదువులకు అండగా ఉంటామని ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తానని హామినిచ్చారు. కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం కోకన్వీనర్ కనిమేని చక్రధర్‌రెడ్డి రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. ప్రభుత్వ విప్ వెంట సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ వెల్మూల స్వరూపతిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, టీపీసీసీ సభ్యుడు సంగీతం శ్రీనివాస్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, పీసీసీ మాజీ కార్యదర్శి గడ్డం నర్సయ్య, మాజీ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

రేషనలైజేషన్ నిబంధనలు మార్చాలి

- టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుమాల రామానాథ్‌రెడ్డి

సిరిసిల్ల రూరల్, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : ప్రాథమిక పాఠశాలల్లో రేషనలైజేషన్ నిబంధనలను మార్పులు చేయడంతో పాటు ఖాళీగా ఉన్న ప్రధానోపాధ్యాయుల పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరుచేయాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుమాల రామానాథ్‌రెడ్డి డిమాండ్ చేశారు. సిరిసిల్ల పట్టణంలో మంగళవారం టీపీటీఎఫ్ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రామానాథ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఇదివరకే ప్రకటించిన 10వేల ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పోస్టులను ఇవ్వాలన్నారు. గత ప్రభుత్వం ప్రకటించిన పదివేల పోస్టులు ఇంతవరకు మంజూరు చేయలేదని వాటిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మంజూరుచేసి ప్రాథమిక పాఠశాలలను అభివృద్ధి చేయాలన్నారు. ప్రాథమిక పాఠశాలలు బాగుంటేనే విద్యారంగం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రాథమిక స్థాయిని నిర్లక్ష్యం చేయడం వలన ప్రభుత్వ విద్యావ్యవస్థ తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటుందన్నారు. అదేవిధంగా బీఎడ్ అర్హత కలిగిన ఎస్‌జీటీ ఉపాధ్యాయులకు కూడా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయ పోస్టులు ఇవ్వాలన్నారు. రేషనలైజేషన్ పేరుతో ప్రాథమిక పాఠశాలలను మూసివేసేందుకు కుట్రలు జరుగుతున్నాయన్నారు. 60మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులను కేటాయించడం వల్ల విద్యార్థుల అభ్యసన తీవ్రంగా నష్టపోతుందన్నారు. ప్రభుత్వం 20మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయున్ని నియమించాలన్నారు. పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండే విధంగా నిబంధనలను సవరించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి విక్కుర్తి అంజయ్య, ఉపాధ్యక్షులు మందాడి శ్రీనివాస్‌రెడ్డి, కెవి రజనిరాణి, జిల్లా కార్యదర్శి మైలారం తిరుపతి, చకినాల రమచంద్రం, ఎడ్ల కృష్ణ, చైతన్యరెడ్డి, బుస్స రాజేందర్ పాల్గొన్నారు.

అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు

వీర్నపల్లి, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : లిఫ్ట్ అడిగినందుకు అంగన్‌వాడీ టీచర్‌ను బైక్‌పై ఎక్కించుకొని అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు వీర్నపల్లి ఎస్సై లక్ష్మణ్ మంగళవారం తెలిపారు. వివారాల్లోకి వెళితే.. వీర్నపల్లి మండల మద్దిమల్ల తండా గ్రామంలో అంగన్‌వాడీ టీచర్ స్వరూప విధులు ముగించుకొని మద్దిమల్లకు వెళుతుండగా తండాకు చెందిన కొడావత్ నరేశ్ అనే వ్యక్తి అటుగా వెళుతుండటంతో అతడిని లిఫ్ట్ అడిగి బైక్ ఎక్కింది. నరేశ్ ద్విచక్ర వాహనాన్ని దారి మళ్లించి అటవీ ప్రాంతంలోకి తీసుకెళ్తూ వికృత చేష్టలతో అసభ్యంగా ప్రవర్తించడంతో కిందపడి తలకు బలమైన గాయాలయ్యాయి. తన తల్లి స్వరూపను గాయపరిచినట్లు కుమారుడు విష్ణుసాగర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

పెద్దమ్మ ఆలయానికి బోర్‌మోటారు మంజూరు

ఇల్లంతకుంట, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని రహీంఖాన్‌పేట పెద్దమ్మతల్లి ఆలయానికి బోర్‌మోటారు మంజూరు అయ్యింది. కేంద్రమంత్రి బండి సంజయ్‌కుమార్ రూ.2లక్షలు మంజూరు చేయగా మంగళవారం ఆలయ సమీపంలో బోర్ వేశారు. కార్యక్రమంలో బీజేపీ మండలశాఖ అధ్యక్షుడు భూమల్ల అనీల్‌కుమార్, నాయకులు బత్తిని స్వామి, సాయగౌడ్, శ్రావణ్, శ్రీనివాస్, హరికృష్ణ తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీ టీచర్‌కు మెరుగైన వైద్యం

- జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం - రూ.50వేల ఆర్థిక సాయాన్ని అందించిన కలెక్టర్

వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట జూలై 8 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో గాయపడి అపస్మారక స్థితిలో ఉన్న అంగన్‌వాడీ టీచర్ స్వరూప మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వపరంగా ఆదుకుంటామని జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం అన్నారు. వీర్నపల్లి మండలం మద్దిమల్ల తండాలో ప్రమాదం జరిగిన ప్రదేశం, అంగన్‌వాడీ కేంద్రాన్ని ఐసీడీఎస్ అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. అంతకుముందు ఎల్లారెడ్డిపేటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అంగన్‌వాడీ టీచర్ స్వరూపను పరామర్శించి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఆమె ఆరోగ్య పరిస్థితి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ప్రమాదానికి కారణమైన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని, ప్రమాదానికి గురైన ప్రదేశాన్ని సందర్శించి ప్రమాదానికి సంబంధించిన వివరాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు తక్షణ సాయం కింద ప్రభుత్వ అందించిన రూ.50వేల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు ఐసీడీఎస్ అధికారులు మంగళవారం అందించారు. హైదరాబాద్ తరలించి ప్రభుత్వం తరఫున మెరుగైన వైద్యం అందిస్తామని డీడబ్ల్యువో తెలిపారు. కాగా, రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న అంగన్‌వాడీ టీచర్ స్వరూపను తహసీల్దార్ ముక్తార్ పాషా, ఐసీడీఎస్ సీడీపీవో ఉమారాణి, సూపర్‌వైజర్ సంతోషిణి, జడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యుడు చాంద్‌పాషా, వీర్నపల్లి సెక్టార్ యూనియన్ అధ్యక్షురాలు జ్యోతి, మల్లీశ్వరి, గొల్లపల్లి సెక్టార్ యూనియన్ అధ్యక్షురాలు వాణి, మండల అంగన్‌వాడీ టీచర్లు పరామర్శించారు. అంగన్‌వాడీ సెక్టార్ పరిధిలోని తోటి అంగన్‌వాడీ టీచర్లు రూ.5వేల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందించారు.



అంగన్‌వాడీ కేంద్రం వద్ద వివరాలను సేకరిస్తున్న అధికారులు

రాజన్న ఆలయం ఎదుట ఉద్యోగుల నిరసన



ఆలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు

వేములవాడ కల్చరల్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): భద్రాచలం సీతా రామచంద్ర స్వామి దేవస్థానానికి చెందిన పురుషోత్తపట్నం గ్రామంలోని భూములను పరిరక్షించేందుకు వెళ్లిన ఆలయ కార్యనిర్వహణ అధికారి రమాదేవి, అర్చకులు, సిబ్బందిపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాజన్న ఆలయ ఉద్యోగుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయం ముందు దాడికి నిరసనగా నల్లబ్యాడ్జీలను ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఉద్యోగుల సంఘం నాయకులు మాట్లాడుతూ దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులపై ఇలా దాడులు జరగడం ఆవేదన కలిగిస్తోందన్నారు. ఇటువంటి దాడులకు పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆలయ భూములను పరిరక్షించేందుకు కార్యాచరణలో వున్న ఉద్యోగులకు ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ నిరసన కార్యక్రమంలో ఆలయ యూనియన్ అధ్యక్షుడు కూరగాయాల శ్రీనివాస్, ఏఈవో శ్రావణ్‌కుమార్, బ్రహ్మన్నగారి శ్రీనివాస్, అశోక్‌కుమార్ సూపరిండెంట్‌లు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

ముంపు గ్రామాల సమస్యలకు శాశ్వత పరిష్కారం..

- వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

7లో..



కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



జీవో కాపీలు దహనం చేస్తున్న సీఐటీయూ నాయకులు

జీవో 282ను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలి

- సిరిసిల్లలో జీవో కాపీల దహనం ..

6లో..

గ్యాస్ స్టవ్‌లపైనే మధ్యాహ్న భోజనం తయారీ

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



గ్యాస్ స్టవ్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్

సిరిసిల్ల రూరల్, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని ఇకనుంచి కట్టెల పొయ్యిలపై కాకుండా గ్యాస్ స్టవ్‌లపై తయారుచేసి వడ్డించాలని కలెక్టర్ సందీప్‌కుమార్‌ఝా కోరారు. సిరిసిల్ల పట్టణంలోని గీతానగర్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం మధ్యాహ్న భోజనం తయారీ కోసం ఏర్పాటుచేసిన గ్యాస్ సిలిండర్‌లతో స్టవ్‌లను సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ వెల్మూల స్వరూప తిరుపతిరెడ్డితో కలిసి కలెక్టర్ సందీప్‌కుమార్‌ఝా ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే ప్రథమంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్న 458ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నభోజనం తయారుచేసేందుకు గ్యాస్ కనెక్షన్‌లను మంజూరు చేశామన్నారు. విద్యార్థులకు కట్టెల పొయ్యిలపై ఆహార పదార్థాలు సిద్ధంచేయవద్దని నిర్వాహకులకు సూచించారు. మండల విద్యాధికారి దూస రఘుపతి, ప్రధానోపాధ్యాయురాలు లోకిని శారద, ఉపాధ్యాయులు ఎలగొండ రవి తదితరులు పాల్గొన్నారు.

గృహ హింస బాధితులకు అండ..

- న్యాయసేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి రాధిక జైస్వాల్



హాజరైన మహిళలతో న్యాయసేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి రాధిక జైస్వాల్

సిరిసిల్ల క్రైం, జూలై 8 (ఆంధ్రజ్యోతి): గృహ హింసకు గురైన మహిళలకు అండగా ఉంటామని న్యాయసేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి రాధిక జైస్వాల్ అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం సిరిసిల్ల పట్టణంలోని గోపాల్‌నగర్‌లోగల పంచాయతీరాజ్ అతిథిగృహంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చట్టాలపై ప్రతి మహిళకు అవగాహన కలిగి ఉండాలన్నారు. గృహహింసకు గురైన మహిళలు న్యాయసేవాధికార సంస్థను సంప్రదించిస్తే ఉచితంగా న్యాయం అందజేస్తామన్నారు. ఇందుకు ప్రత్యేకంగా న్యాయవాదులను నియమించి న్యాయం జరిగే విధంగా తోడ్పాటునందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల న్యాయవాదుల సంఘం అధ్యక్షులు జూపల్లి శ్రీనివాసరావు, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జ్యోతి, లోక్ అదాలత్ సభ్యులు ఆడెపు వేణు, గుర్రం అంజనేయులు, న్యాయవాదులు గంట్యాల భూమేశ్, కడగండ్ల తిరుపతి, అరుణ, అలేఖ్య, అనూష పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య



మాట్లాడుతున్న డీఐఈవో శ్రీనివాస్

ఎల్లారెడ్డిపేట, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంగళవారం ఆయన సందర్శించారు. రికార్డులు, విద్యార్థుల హాజరు పట్టిక, పరిసరాలను పరిశీలించారు. వసతులపై ఆరా తీశారు. తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థుల ప్రగతిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఐఈవో శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ప్రభుత్వం నాణ్యమైన విద్యతో పాటు అన్ని సౌకర్యాలు కల్పిస్తోందన్నారు. ఇన్‌చార్జీ ప్రిన్సిపాల్ పర్శరాములు, అధ్యాపకులు సత్యనారాయణ, చంద్రమౌళి, విష్ణుప్రసాద్, శ్రీనివాస్, రవిచంద్ర, గంగాధర్, భూమక్క, కవిత, గౌతమి, సౌమ్య తదితరులు ఉన్నారు.

ప్లాంటేషన్ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

- జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేషాద్రి

వీర్నపల్లి, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో మొక్కల ప్లాంటేషన్ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేషాద్రి అన్నారు. వీర్నపల్లి మండలం బాబాయిచెర్వు తండా గ్రామంలో ప్లాంటేషన్ ప్రదేశాలను, నర్సరీని అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. నాటిన మొక్కలను సంరక్షించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. నర్సరీలలో లక్ష్యం మేరకు మొక్కలను పెంచాలని అధికారులను ఆదేశించారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గుంతలు తీసి మొక్కలు నాటాలని అన్నారు. మొక్కల సంరక్షణలో నిర్లక్ష్యం వహించద్దన్నారు. ఆయన వెంట ఎంపీడీవో అబ్దుల్ వాజీద్, ఏపీవో శ్రీహరి, పంచాయతి కార్యదర్శి రణధీర్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజు, సిబ్బంది ఉన్నారు.

వరద గండం

- భయంభయంగా గడుపుతున్న జమ్మికుంట హౌసింగ్‌బోర్డు కాలనీ వాసులు
- 2018, 2021లో నీట మునిగిన ఇళ్లు
- నష్టపరిహారం అందజేసి చేతులు దులుపుకున్న వైనం
- శాశ్వత చర్యలు కరువు

జమ్మికుంట, జూలై 8 (ఆంధ్రజ్యోతి): ఐదు వందల కుటుంబాలు నివసిస్తున్న జమ్మికుంట హౌసింగ్ బోర్డు కాలనీ వర్షాకాలం వచ్చిందంటే వరద భయంతో బిక్కుబిక్కుమంటోంది. భారీ వర్షం కురిసిందంటే కాలనీలోని ఇళ్లన్నీ నీట మునుగాల్సిందే. వరద నీరు ఇళ్లలోకి చొచ్చుకువచ్చి నిత్యవసర వస్తువులు నీళ్ల పాలై, కట్టుబట్టలతో కాలనీ వాసులు రోడ్డు ఎక్కిన సంఘటనలు ఉన్నాయి. గడిచిన ఆరేళ్ల కాలంలో రెండుసార్లు కాలనీ నీటిమునిగింది. ఆ సమయంలో పాలకులు, అధికారులు హడావుడి చేసి నష్టపరిహారం అందించి చేతులు దులుపుకున్నారు. ఇప్పటికి శాశ్వత పరిష్కారం చూపలేక పోయారు. మళ్లీ వర్షాకాలం రావడంతో కాలనీవాసులు ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయపడుతున్నారు.


వరద ఉధృతి (ఫైల్)

లోతట్టు ప్రాంతం..

జమ్మికుంట పట్టణ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనిలో ఐదు వందల కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. లోతట్టు ప్రాంతం కావడంతో 2018లో కురిసిన భారీ వర్షానికి సుమారు మూడు వందల ఇళ్లు నీట మునిగాయి. నిత్యావసర వస్తువులు, ఎలక్ట్రానిక్ పరికరాలు, నగదు నీళ్లపాలయ్యాయి. కట్టు బట్టలతో బంధువుల ఇళ్లకు వెళ్లి తల దాచుకున్నారు. మూడు రోజుల పాటు పాలకులు, అధికారులు పని చేస్తే వరద నీరు బయటకు వెళ్లింది. ఆ సమ యంలో ప్రభుత్వం నుంచి ఎలాంటి నష్టపరిహారం అందలేదు.

వరద కాలువ నిర్మించినా..

మున్సిపల్ పాలకవర్గం 2018లో 35 లక్షల నిధులతో వరద కాలువ నిర్మాణ పనులు చేపట్టింది. 2020లో పనులు పూర్తయ్యాయి. దానితో ఎటువంటి ఉపయోగం లేకుండా పోయింది. 2021లో కురిసిన భారీ వర్షానికి హౌసింగ్‌బోర్డు కాలనీలోని మూడు వందలకు పైగా ఇళ్లు నీట మునిగాయి. వరద కాలువ నుంచి ఉప్పొంగిన నీళ్లు కాలనీని చుట్టుముట్టాయి. ఆ సమయంలో హుజూరాబాద్ ఉప ఎన్నిక సమీపించడంతో, అధికార యంత్రాంగం మొత్తం కదిలి వచ్చింది. దగ్గరుండి సహాయక చర్యలు చేపట్టింది. కాలనీలోని పార్కు దగ్గర నుంచి ఏడు పీట్ల వెడల్పుతో ఎక్స్‌కావేటర్ల సహాయంతో మట్టి కాల్వ తీయడంతో వరద నీరు వెళ్లిపోయింది. 2021లో హౌసింగ్ బోర్డు కాలని దుస్థితిని చూసిన అప్పటి కలెక్టర్ వరద కాలువను విస్తరించాలని, ఇందుకు ఎస్టిమేట్ రూపొందించి ప్రభుత్వానికి పంపించాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. 53 లక్షలతో అధికారులు ప్రతిపాదనలు పంపించినా నిధులు మంజూరు కాలేదు. వర్షాకాలం వచ్చింది. ఈసారి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. దీంతో హౌసంగ్‌బోర్డు కాలనీ వాసులు ఆందోళన చెందుతున్నారు. తమ కాలనీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని అధికారులు, ప్రజాప్రతినిధులను కోరుతున్నారు.


హౌసింగ్‌బోర్డులో వరద నీరు (ఫైల్)


నీట మునిగిన ఇల్లు (ఫైల్)

శాశ్వత పరిష్కారం చూపించాలి

శ్రీపతి నరేష్, మాజీ కౌన్సిలర్



వరద కాల్వ నిర్మాణ పనులు త్వరగా చేపట్టాలి. మళ్లీ వర్షాకాలం వచ్చింది. భారీ వర్షం పడితే కాలనీవాసులు కంటి మీద కునుకు లేకుండా జాగా రం చేయాల్సిన దుస్థితి. 2018, 2021లో ఇళ్లు నీట మునిగాయి. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వరద కాలు వ నిర్మాణం చేపట్టి శాశ్వత పరిష్కారం చూపించాలి.

వరదలతో తీవ్రంగా నష్టపోయాం

బెజ్జంకి నరహరి, హౌసింగ్‌బోర్డు కాలనీవాసి



హౌసింగ్‌బోర్డు కాలనీలో 22 సంవత్సరాలుగా నివసిస్తున్నా. 2018లో మొదటి సారి ఇళ్లు మొత్తం నీట మునిగాయి. ఆ సమయంలో ఒక వైపు వరద కాల్వ నిర్మించి వదిలేశారు. 2021లో మళ్లీ భారీ వర్షాలు వచ్చాయి. ఆ సమయంలో కాలనిలోని వందలాది ఇళ్లు నీట మునిగాయి. నిత్యవసర వస్తువులు, నగదు, ఇతర వస్తువులు మొత్తం నీటిపాలయ్యాయి. వరద తగ్గేవరకు బంధువుల ఇళ్లలో తలదాచుకున్నాం. వరద సమయంలో తీవ్రంగా నష్టపోయాం. ప్రభుత్వం స్పందించి వరద సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలి.

15 కిలోల గంజాయి పట్టివేత

- నలుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

జమ్మికుంట, జూలై 8 (ఆంధ్రజ్యోతి): జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల శాంతినగర్‌లో 15కిలోల గంజాయిని కరీంనగర్ టాస్క్‌ఫోర్స్ పోలీస్‌లు మంగళవారం పట్టుకున్నారు. కరీంనగర్‌కు చెందిన అఫ్రిద్, శశిప్రీతం, తరుణ్, జమ్మికుంటకు చెందిన ప్రేమ్‌చంద్‌కుమార్ ఒక ముఠాగా ఏర్పడి గంజాయి వ్యాపారం చేయాలని నిర్ణయించుకున్నారు. ఆంధ్రప్రదేశ్-ఒరిస్సా సరిహద్దులో తక్కువ ధరకు కొనుగోలు చేసి స్థానికంగా ఎక్కువ ధరకు అమ్మవచ్చని అభిప్రాయానికి వచ్చారు. నలుగురు కలిసి రెండు ద్విచక్ర వాహనాలపై ఇటీవల ఆంధ్రప్రదేశ్-ఒరిస్సా సరిహద్దుకు వెళ్లారు. అక్కడ 15కిలోల గంజాయి కొనుగోలు చేసి మంగళవారం ఇక్కడకు వచ్చారు. జమ్మికుంటకు చెందిన ప్రేమ్‌చంద్‌కుమార్ ఇంట్లో నిల్వచేసి తర్వాత అమ్మకాలు జరుపుదామని నిర్ణయానికి వచ్చారు. పక్కా సమాచారం అందుకున్న కరీంనగర్ టాస్క్‌ఫోర్స్ పోలీస్‌లు వారిని వలపన్ని పట్టుకున్నారు. వారివద్ద ఉన్న 15కిలోల గంజాయి, రెండు ద్విచక్ర వాహనాలు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకోని జమ్మికుంట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గంజాయి ముఠా వివరాల కోసం సీఐ ఎస్ రామకృష్ణగౌడ్‌ను సంప్రదించగా బుధవారం వెల్లడిస్తామని తెలిపారు.

40మంది మందుబాబులకు జరిమానా

సిరిసిల్ల క్రైం, జూలై 8 (ఆంధ్రజ్యోతి): డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన 40మంది మందుబాబులకు మంగళవారం సిరిసిల్ల 2వ శ్రేణి మెజిస్ట్రేట్ జయశ్రీ తీర్పు ఇచ్చారని టౌన్ సీఐ కె కృష్ణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 27మందికి ఒక్కొక్కరికి 1000 రూపాయలు, మరో ముగ్గురికి 1500 రూపాయలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతూ పట్టుబడిన 13మందికి ఒక్కొక్కరికి 1000 రూపాయల జరిమానా విధించారన్నారు. ఈ సందర్భంగా సిరిసిల్ల పట్టణంలోని పట్టుబడిన మందుబాబులకు సిరిసిల్ల ట్రాఫిక్ ఆర్ఎస్ఐ దిలీప్ ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ ఇచ్చి, మద్యం సేవించి వాహనాలు నడపబోమని ప్రతిజ్ఞ చేయించారన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపినా, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించినా జైలు శిక్ష తప్పదని ఆయన హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన యవతకు భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు, ఉపాధి అవకాశాలకు ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు. ట్రాఫిక్, రోడ్ భద్రత నియమాలు ఉల్లంఘిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

10 మంది బైండోవర్

కరీంనగర్ క్రైం, జూలై 8(ఆంధ్రజ్యోతి): కరీంనగర్ రూరల్ మండలంలో పేకాట ఆడుతూ పట్టుబడిన ఎనిమిది మందితో పాటు ఇటీవల ఇసుకను అక్రమంగా తరలిస్తూ పట్టుబడిన ఇద్దరిని తహసీల్దార్ ఎదుట మంగళవారం హాజరుపరచి బైండోవర్ చేసినట్లు కరీంనగర్ రూరల్ సీఐ ఏ నిరంజన్‌రెడ్డి తెలిపారు. చేగుర్తి శివారులోని వాగు నుంచి ఇసుకను దొంగతనంగా ట్రాక్టర్ ద్వారా రవాణా చేస్తూ పట్టుబడిన దుర్శేడ్ గ్రామానికి చెందిన కాశిపాక అర్జున్, నల్లగుంటపల్లికి చెందిన విలాసాగరం శేఖర్‌లతో పాటు ఇటీవల పేకాట ఆడుతూ పట్టుబడిన ఎనిమిది మందిని కరీంనగర్ రూరల్ తహసీల్దార్ ఎదుట హాజరుపరచినట్లు తెలిపారు. మరోసారి తప్పు చేసిన సందర్భంలో లక్ష రూపాయల జరిమానా లేదా ఆరు నెలల జైలు శిక్ష విధించేలాగా బైండోవర్ చేసి, సొంత పూచీకత్తుపై విడుదల చేసినట్లు సీఐ తెలిపారు.

విద్యుత్ తీగలు తెగిపడి గొర్రెలు మృతి

కాల్వశ్రీరాంపూర్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తారుపల్లి గ్రామంలో విద్యుత్ తీగలు తెగిపడి గొర్రెలు మృతి చెందాయి. గొర్లకాపరి గిరవేన అజయ్ మంగళవారం గ్రామశివారు నక్కల ఒర్రె సమీపంలో గొర్రెలను మేపుతుండగా కరెంటు వైర్లు తెగిపడి మూడు గొర్రెలు మృతి చెందాయి. మాజీసర్పంచ్ గాజనవేన సదయ్యకు సమాచారం ఇవ్వడంతో ఆయన వెంటనే విద్యుత్ అధికారులకు తెలుపగా విద్యుత్ సరఫరా నిలిపివేశారు. చనిపోయిన గొర్రెల విలువ సుమారు 40 వేల రూపాయలు ఉంటుందని బాధితుడు అజయ్ తెలిపారు. ప్రభుత్వపరంగా ఆదుకోవాలని ఆయన వేడుకుంటున్నాడు.

మొబైల్‌ఫోన్ అప్పగింత

కరీంనగర్ క్రైం, జూలై 8 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ రూరల్ మండలం ఆరెపల్లికి చెందిన బి సాయికిరణ్ మార్చి 21న తన సెల్‌ఫోన్‌ను గ్రామంలో పోగొట్టుకోగా కరీంనగర్ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు సీఈఐఆర్ టెక్నాలజీతో సెల్‌ఫోన్‌ను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు మంగళవారం సెల్‌ఫోన్‌ను యజమాని సాయికిరణ్‌కు కరీంనగర్ రూరల్ సీఐ ఏ నిరంజన్‌రెడ్డి పోలీసుఠాణాలో అందజేశారు. పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను గుర్తించి, స్వాధీనం చేసుకోవటంలో కృషి చేసిన కరీంనగర్ రూరల్ ఠాణా కానిస్టేబుల్ విశ్వతేజను సీఐ అభినందించారు.


బాధితుడికి సెల్‌ఫోన్ అందజేస్తున్న వీర్నపల్లి ఎస్ఐ లక్ష్మణ్

వీర్నపల్లి: నూతన సాంకేతిక పరిజ్ఞానం(సీఈఐఆర్)తో పోగొట్టుకున్న సెల్‌ఫోన్ వెతికి పట్టుకున్నట్లు ఎస్ఐ లక్ష్మణ్ తెలిపారు. వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామానికి చెందిన గుంటుకు రాజు పదిరోజుల క్రితం సెల్‌ఫోన్ పొగొట్టుకోగా పోలీసులకు పిర్యాదు చేశాడు. దీంతో సీఈఐఆర్ ద్వారా పోలీసులు సెల్‌ఫోన్ కనుక్కోని పిర్యాదుదారుడికి అందించారు.

అత్యాచారం కేసులో నిందితుడి రిమాండ్

ధర్మపురి, జూలై 8 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతిపై పది రోజుల క్రితం అత్యాచారం చేసిన కేసులో గాదెపల్లి గ్రామానికి చెందిన నిందితుడు వెలుగు గంగాధర్‌ను మంగళవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ రాంనర్సింహారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఎస్ఐ ఉదయ్ కుమార్ కేసు నమోదు చేయగా నిందితుడు గంగాధర్‌ను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

వివాహిత ఆత్మహత్య

జగిత్యాల క్రైం, జూలై 8 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల జిల్లా కేంద్రంలో ఉరి వేసుకుని పూజిత(20) అనే వివాహిత మంగళవారం ఆత్మహత్యకు పాల్పడింది. రాజన్న సిరిసిల్ల జిల్లా అగ్రహారానికి చెందిన చందు అనే యువకుడికి జగిత్యాల జిల్లా భీమారం మండలం రాగోజీపేట గ్రామానికి చెందిన పూజితతో రెండేళ్ల క్రితం వివాహం జరిగింది. ఉపాధి కోసం వీరు జగిత్యాలలోని కృష్ణానగర్ ప్రాంతానికి వలస వచ్చారు. పూజిత తండ్రి మల్లేశ్ మూడేళ్ల క్రితం అనారోగ్యంతో మృతిచెందగా, పెద్దనాన్న ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. అప్పటి నుంచి పూజిత మానసిక వేదనకు గురైంది. మంగళవారం ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి తల్లి రజిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు జగిత్యాల పట్టణ పోలీసులు పేర్కొన్నారు.

మద్యానికి బానిసై యువకుడు..


శ్రీనివాస్(ఫైల్)

తంగళ్లపల్లి, జూలై 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చీర్లవంచ గ్రామానికి చెందిన గంగు శ్రీనివాస్(22) అనే యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు, కుంటుంబసభ్యుల కథనం.. గంగు బక్కయ్య-వజ్రమ్మ దంపతుల కుమారుడు శ్రీనివాస్ కొద్దిరోజులుగా వ్యసనాలకు, మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో సోమవారం రాత్రి ఇంటి నుంచి వెళ్లిన శ్రీనివాస్ గ్రామ శివారులోని గ్రామ పంచాయతీ డంపుయార్డ్ షెడ్డులో మంగళవారం ఉరికి వేలాడుతూ కనిపించాడు. మృతుడి తండ్రి బక్కయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బావిలో పడి వృద్ధురాలి మృతి

ఇల్లందకుంట, జూలై 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మల్లివానిపల్లెకు చెందిన కాటిపల్లి అమృతమ్మ (70) అనే వృద్ధురాలు బావిలో పడి మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అమృతమ్మ కొద్దిరోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది సోమవారం ఇంట్లో నుంచి బయటికి వెళ్లింది. ఆమె ఆచూకీ కోసం వెతుకగా మంగళవారం అదే గ్రామంలోని ఓ బావిలో మృతి చెంది కనపడింది. మృతురాలి కుమారుడు రవీందర్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ క్రాంతికుమార్ తెలిపారు.

భూ వివాదం కేసులో ఒకరి అరెస్ట్

ఎల్లారెడ్డిపేట, జూలై 8 (ఆంధ్రజ్యోతి): భూవివాదం కేసులో ఎల్లారెడ్డిపేట మండలం అగ్రహారం గ్రామానికి చెందిన మునిగే మల్లయ్యను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని ఎస్ఐ రాహుల్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకట నలో తెలిపారు. గ్రామంలోని అన్నదమ్ములు మునిగే దేవ య్య, మునిగే మల్లయ్య మధ్య కొంతకాలంగా భూవివాదం కొనసాగుతోందని పేర్కొన్నారు. గత నెల 25న ఇరు కుటుంబాల మధ్య గొడవ తారా స్థాయికి చేరుకోవడంతో ఆగ్రహించిన మల్లయ్య కర్రతో దేవయ్యపై దాడి చేసి గాయపర్చాడని చెప్పారు. బాధితుడు దేవయ్య భార్య అరుణ ఫిర్యాదు మేరకు మునిగే మల్లయ్య, అతని భార్య మనెవ్వలపై కేసు నమోదు చేశామని చెప్పారు. దర్యాప్తు అనంతరం మల్లయ్యను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని ఎస్ఐ రాహుల్‌రెడ్డి వివరించారు.

ఇద్దరు విలేకరులపై కేసు

ఎల్లారెడ్డిపేట, జూలై 8 (ఆంధ్రజ్యోతి): అనుమతి లేకుండా మట్టిని తరలిస్తున్నావంటూ ఓ వ్యక్తిని డబ్బులు డిమాండ్ చేయడంతో పాటు తహసీల్దార్ పేరిట డబ్బులు ఇవ్వాలని బెదిరింపులకు దిగిన సంఘటనలో ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన ఇద్దరు విలేకరులు శ్రీరామోజు ప్రవీణ్, ఒగ్గు బాలరాజుపై కేసు నమోదు చేశామని ఎస్ఐ రాహుల్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని రాజన్నపేటకు చెందిన వ్యక్తి ఊడుగుల సురేందర్ ఈనెల 6న తన రెండు టిప్పర్లతో మట్టిని మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాల వద్ద పోస్తున్న క్రమంలో ప్రవీణ్, బాలరాజు అక్కడకు చేరుకుని అనుమతి లేదం టూ బెదిరించి పేపర్లలో రాకుండా ఉండేందుకు రూ.10 వేలు తీసుకున్నారని పేర్కొన్నారు. మరుసటి రోజు మట్టిని రవాణా చేసుకునేందుకు తహసీల్దార్ రూ.30 వేలు అ డుగుతున్నారని చెప్పడంతో పాటు ఇబ్బందులకు గురి చేసి అసత్యప్రచారం చేశారని చెప్పారు. సదరు వ్యక్తి వద్ద డబ్బులు తీసుకోవడంతో పాటు తన పేరు చెప్పి రూ.30 వేలు డిమాండ్ చేసిన విలేకరులు ప్రవీణ్, బాలరాజుపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ సుజాత ఫిర్యాదుతో కేసు నమోదు చేశామని ఎస్ఐ రాహుల్‌రెడ్డి వివరించారు.

9న ఇసుక వేలం

కరీంనగర్ క్రైం, జూలై 8 (ఆంధ్రజ్యోతి): ఇటీవల అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్లను పోలీసులు స్వాధీనం చేసుకోగా ఆ ఇసుకను ఈ నెల 9న ఉదయం 11 గంటలకు వేలం వేయనున్నట్లు కొత్తపల్లి తహసీల్దార్ ఒక ప్రకటనలో తెలిపారు. సుమారు 80 టన్నుల వరకు ఇసుక వేలం వేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ధరావత్తు సొమ్ము 600 రూపాయలు చెల్లించి పద్మనగర్‌లోని కొత్తపల్లి తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్వహించనున్న వేలంలో పాల్గొనాలని సూచించారు. అలాగే తనీఖీల్లో పట్టుబడిన 10 ట్రాక్టర్ల ఇసుకను తహసీల్దార్ కార్యాల య ఆవరణలో వేలం వేయనున్నట్లు తెలిపారు. దీని వేలంలో పాల్గొనేవారు 1,650 రూపాయలు ధరావత్తు సొమ్ము చెల్లించాలని సూచించారు.

తల్లిదండ్రులను పోషిస్తేనే ఆస్తులు


కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న ఆర్డీవో వెంకటేశ్వర్లు

- ఆర్డీవో వెంకటేశ్వర్లు

సిరిసిల్ల టౌన్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): తల్లిదండ్రులను అన్ని విధాలుగా పోషిస్తేనే వారసత్వంగా వచ్చే ఆస్తులు కొడుకులకు చెందుతా యని ఆర్డీవో వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో తెలంగాణ సీనియర్ సీనియర్ సిటీజన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తల్లిదండ్రులను విస్మరించిన కొడుకులు, కూతుళ్లతో పాటు కోడళ్లకు ఆర్డీవో వెంకటేశ్వర్లు కౌన్సెలింగ్ నిర్వహించి నాలుగు కేసులను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తల్లిదండ్రులను పోషించడంలో కొడుకులు, కూతుళ్లు నిర్లక్ష్యం చేస్తే సంపాదించిన ఆస్తులను తిరిగి తల్లిదండ్రుల పేరిట నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జనపాల శంకరయ్య, కోశాధికారి దొంత దేవదాసు, సీనియర్ అసిస్టెంట్ విజయలక్ష్మి, అధికారులు బాధిత తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బూరుగు చెరువులోకి నీటి విడుదల

- సంతోషం వ్యక్తం చేస్తున్న రైతులు

కోనరావుపేట, జూలై 8 (ఆంధ్రజ్యోతి): బూరుగు చెరువులోకి నీటిని విడుదల చేయడంతో రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. కోనరావుపేట మండలం కనగర్తి బూరుగు చెరువులోకి అధికారులు స్పందించి పైప్ లైన్లు ఏర్పాటు చేసి నీరు వచ్చేలా చేశారు. ఈ మధ్యనే మల్కపేట రిజర్వాయర్ నుంచి కుడి కాలువ ద్వారా నీటిని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ విడుదల చేశారు. నీటిని మారుపాక, సుద్దాల గ్రామాలకు వెళ్లడానికి కనగర్తి గ్రామం వద్ద అడ్డుకట్ట వేశారు. దీంతో కనగర్తి గ్రామంలోని బూరుగు చెరువుకు నీరు అందలేదు. వానాకాలం సీజన్‌లో ఇబ్బందులు తలెత్తుతాయని ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో అడ్డుకట్టను తొలగించి పైప్‌లైన్ ఏర్పాటు చేసి బూరుగు చెరువులోకి నీరు చేరే విధంగా అధికారులు చర్యలు చేపట్టారు. దీంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.


కనగర్తి బూరుగు చెరువులోకి చేరుతున్న నీరు

ఆత్మహత్యాయత్నం చేసిన ఇంటర్ విద్యార్థి మృతి

జగిత్యాల క్రైం, జూలై 8 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ ఫెయిల్ అయ్యాడనే మనస్తాపంతో జగిత్యాలలో ఆత్మహత్యాయత్నం చేసిన ఇంటర్ విద్యార్థి నల్ల లోహాన్(17) మంగళవారం చికిత్స పొందుతూ మృతిచెందాడు. జిల్లా కేంద్రంలోని గోవిందుపల్లికి చెందిన నల్ల లోహాన్ పట్టణంలోని ఓ కళాశాలలో ఇంటర్ చదువుతున్నాడు. ఇటీవల విడుదలైన ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాల్లో ఫెయిల్ కావడంతో అప్పటి నుంచి తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. సోమవారం ఇంట్లో ఎవరూలేని సమయంలో లోహాన్ ఉరివేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు, గమనించిన కుటుంబసభ్యులు ఆసు పత్రికి తరలించగా కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుప త్రిలో చికిత్స పొందుతూ లోహాన్ మంగళవారం ఉదయం మృతి చెందాడు. విద్యార్థి తండ్రి లక్ష్మణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు జగిత్యాల టౌన్ పోలీసులు పేర్కొన్నారు.

జీవో నంబర్ 282ను రద్దు చేయాలి

- సిరిసిల్లలో జీవో కాపీల దహనం

సిరిసిల్ల రూరల్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): కార్మికులకు పనిగంటలను పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 282ను వెంటనే రద్దుచేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ డిమాండ్ చేశారు. సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకవచ్చిన జీవో 282ను రద్దుచేయాలంటూ జీవో కాపీలను నాయకులు దహనం చేసి నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ పెట్టుబడిదారులు, కార్పోరేట్ శక్తుల లాభాల కోసం కార్మిక వర్గాన్ని శ్రమదోపిడిలకు గురి చేసే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిది గంటల పని విధానాన్ని 10గంటలుగా మార్చుతూ జారీచేసిన జీవోను సీఐటీయూ వ్యతిరేకిస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడుతూ ఆచరణలో మాత్రం బీజేపీ ప్రభుత్వానికి అనుకూల విధానాలకు అవలంబిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు అవుతోందని కార్మికులకు సంబంధించి షెడ్యూల్డ్ పరిశ్రమల కార్మికులకు కనీస వేతనాల జీవోలను సవరించకుండా పనిగంటలు పెంచుతూ జీవోను తీసుకురావడం జరిగిందన్నారు. ఈ జీవోకు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యంగా పోరాడాలని బుధవారం కార్మిక చట్టాల హక్కుల పరిరక్షణ కోసం జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికవర్గం అత్యధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గన్నేరం నర్సయ్య, సీఐటయూ నాయకులు జిందం కమలాకర్, బాలయ్య, రాజయ్య, దేవరాజు, లక్ష్మీ, మమత, పోచమల్లు తదితరులు పాల్గొన్నారు.

యువకుడి అదృశ్యం

పెద్దపల్లి రూరల్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్దకల్వల గ్రామానికి చెందిన కేశెట్టి శ్రీధర్ అనే యువకుడు అదృశ్యమైనట్లు పెద్దపల్లి రూరల్ ఎస్ఐ మల్లేష్ ఒక ప్రటనలో తెలిపారు. సోమవారం ఇంటి నుంచి శ్రీధర్ వెళ్లిపోయి ఇప్పటి వరకు ఇంటికి చేరుకోకపోవడంతో సోదరుడు శ్రీకాంత్ ఎస్ఐకి ఫిర్యాదు చేశారు. దీంతో మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పెద్దపల్లి రూరల్ ఎస్ఐ మల్లేష్ తెలిపారు.

తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడికి గాయాలు

సైదాపూర్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): సైదాపూర్ మండలంలోని గుజ్జులపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు పూదరి అజయ్ గురువారం సాయంత్రం తాటి చెట్టు ఎక్కి కిందకు దిగుతుండగా మోకు జారి కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయినట్లు స్థానికులు తెలిపారు. చికిత్సకోసం అజయ్‌ని హుజూరాబాద్ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్సకోసం హన్మకొండలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతున్నాడు.

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక



ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు, ఎంపికైన విద్యార్థితో కోచ్

ధర్మారం, జూలై 8 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు దొంగతుర్తి ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. పదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఆర్ అనూష, వి వైష్ణవి ఈ నెల 5వ తేదీన గోదావరిఖని సింగరేణి స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి బాలికల ఫుట్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈ నెల 9వ తేదీ నుంచి 12 వరకు మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా తరుపున ఆడనున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేణుగో పాల్‌రెడ్డి, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు శ్రీనివాస్ తదితరులు అభినందించారు.

పాలకుర్తి, (ఆంధ్రజ్యోతి): బసంత్‌నగర్ ఇండియా మిషన్ పాఠశాలకు చెందిన ప్రియాంక కుమారి రాష్ట్ర స్థాయి బాలికల ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు కోచ్ కృష్ణమూర్తిగౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

గోదావరిఖని జవహర్ స్టేడియంలో జరిగిన ఉమ్మడి జిల్లాస్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి గోల్డ్‌మెడల్ సాధించారు. బుధవారం మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్‌లో జరిగే రాష్ట్రస్థాయి బాలికల ఫుట్‌బాల్ పోటీలకు ఎన్నికయ్యారని తెలిపారు. ఎంపికైన విద్యార్థిని ప్రిన్సిపాల్ మహేంద్ర, వైస్‌ప్రిన్సిపాల్ ప్రేమానందం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అల్ట్రాటెక్ కంపెనీ యాజమాన్యం అభినందించారు.

డిగ్రీ సెకండ్ సెమిస్టర్ ఫలితాలు విడుదల



ఫలితాలను విడుదల చేస్తున్న ప్రొఫెసర్ డి. సురేష్ కుమార్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి. వరలక్ష్మి

గణేశ్‌నగర్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల కరీంనగర్‌లో ఈ విద్యాసంవత్సరానికి చెందిన అండర్ గ్రాడ్యుయేట్(యూజి) ద్వితీయ సెమిస్టర్ ఫలితాలను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి. వరలక్ష్మి, శాతవాహన యూనివర్సిటీ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ డి. సురేష్‌కుమార్ మంగళవారం విడుదల చేశారు. విభాగాల వారీగా ఉత్తీర్ణత శాతం: బీఏ:65.71శాతం, బీకాం:71.05, బీఎస్సీ (భౌతికశాస్త్రం)81.71, బీఎస్సీ (జీవశాస్త్ర విభాగం): 57.87 శాతం, మొత్తం ఉత్తీర్ణత 69.22 శాతం ఉన్నట్లు వారు తెలిపారు. ఫలితాలను కళాశాల వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల పరీక్షల నియంత్రణాధికారి డా. జి. శ్రీనివాస్ రెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణాధికారులు డా. రజనీదేవి, డా. కె. సతీష్ కుమార్, అకడమిక్ కో ఆర్డినేటర్లు డా. ఎన్. మనోజ్ కుమార్, డా.విద్య, ఎన్ఎస్ఎస్, కోఆర్డినేటర్ డా. మొగిలి పాల్గొన్నారు.

పాత పెన్షన్ స్కీంను అమలు చేయాలి



ప్రమాణ స్వీకారం చేస్తున్న టీఎన్జీవో కార్యవర్గ సభ్యులు

జ్యోతినగర్, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు బొంకూరి శంకర్ డిమాండ్ చేశారు. రామగుండం మండల టీఎన్జీవో కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం మంగళవారం ఎన్టీపీసీలోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాలులో నిర్వహించారు. శంకర్ మాట్లాడుతూ సంఘం బలోపేతానికి కమిటీ నాయకత్వం, ఉద్యోగులు కలిసికట్టుగా పని చేయాలన్నారు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరి ష్కరించాలని డిమాండ్ చేశారు. టీఎన్జీవోల డిమాండ్ల సాధనకు సంబంధించి ఉద్యమానికి ఉద్యోగులు సిద్ధం కావాలన్నారు. జిల్లా కార్యదర్శి పి.సత్యనారాయణ, మండల టీఎన్జీవో అధ్యక్షుడు డి.జగన్, కార్యదర్శి పి.కృష్ణ, కోశాధికారి డి.రవితేజ, జిల్లా నాయకులు సందీప్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, కొమరయ్య పాల్గొన్నారు.

పెరుగుతున్న కిడ్నీ వ్యాధిగ్రస్తులు



వారంలో రెండు నుంచి మూడు సార్లు


వ్యాధి తీవ్రతను బట్టి డయాలసిస్ రోగులకు రెండు నుంచి మూడు రోజుల పాటు డయాలసిస్ చేయాల్సి వస్తుంది. దీంతో కొన్ని ఆసుపత్రుల్లో షిఫ్టుల సంఖ్య పెంచినప్పటికీ సమయం సరిపోకపోవడంతో ఆసుపత్రి సిబ్బంది కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొందరికి వారంలో రెండు నుంచి మూడు రోజుల పాటు డయాలసిస్ చేయాల్సి వస్తుందని, ఒక్క రోగికి 4 నుంచి 5గంటల పాటు రక్తం శుద్ధి చేయాల్సి వస్తుందని ఆసుపత్రి సిబ్బంది చెబుతున్నారు.

- ప్రభుత్వాసుపత్రుల్లో పడకలు సరిపోక ఇబ్బందులు
- సరైన సమయానికి వైద్యం అందక మృత్యువాత

కళ్యాణ్‌నగర్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కిడ్నీ వ్యాధిగ్రస్తులు పెరుగుతున్నారు. ఆహారపు అలవాట్లు, పెరిగిన కాలుష్యంతో పలువురు వ్యాధుల బారిన పడుతున్నారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు డయాలసిస్ అవసరం ఉంటుంది. అయితే ప్రభుత్వాసుపత్రిలో సరైన వసతులు లేక రోగుల పరిస్థితి దినదిన గండంగా మారింది. డయాలసిస్ స్థాయికి చేరుకునే రోగులకు సరైన సమయంలో వైద్యం అందక మృత్యువాత పడుతున్నారు. ప్రభుత్వం ఆరు సంవత్సరాల క్రితం డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేయగా రోగుల సంఖ్య పెరగడంతో సరైన సమయంలో డయాలసిస్ లభించక ఇబ్బందులు పడుతున్నారు.

ఒకప్పుడు కరీంనగర్, వరంగల్, హైదరాబాద్ వంటి ప్రభుత్వాసుపత్రులు, ప్రైవేట్ ఆసుపత్రుల్లో మాత్రమే డయాలసిస్ సెంటర్లు ఉండేవి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత పలు ప్రభుత్వాసుపత్రుల్లో 5 పడకలతో డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేశారు. ఆరు సంవత్సరాల క్రితం అప్పటి వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో 5 పడకల డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించారు. ఇందులో రోజూ నాలుగు షిఫ్టుల్లో 45మంది చికిత్స పొందుతున్నారు. అనంతరం పెద్దపల్లి, మంథని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రుల్లో కూడా డయాలసిస్ కేంద్రాలను అందుబాటులోకి తీసుకువచ్చారు. పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రిలో రోజుకు 30మంది, మంథని ప్రభుత్వాసుపత్రిలో 10 మందికి డయాలసిస్ చేస్తున్నారు. ఇదే కాకుండా గోదావరిఖని సింగరేణి ఏరియా ఆసుపత్రిలో రోజుకు 35మందికి డయాలసిస్‌ను చేయిస్తున్నారు. వ్యాధిబారిన పడిన వారి సంఖ్య పెరగడంతో పడకలు సరిపోక ఇబ్బందులు పడుతున్నారు.

వ్యాధిని గుర్తించేలోపే మరణాలు



మధుమేహం వ్యాధి స్టేజ్-3కి చేరుకునే బాధితుల సంఖ్య ఎక్కువైంది. మధుమేహం స్టేజ్-1, 2ల్లో ఉన్న వారు సమయానికి మందులు వాడడం, ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకోవడం వల్ల వ్యాధి తీవ్రత కొంత తగ్గుతున్నప్పటికీ చివరి దశలో వ్యాధిని గుర్తించే సరికి చాలా మంది డయాలసిస్ వరకు వెళ్లాల్సి వస్తుంది. రెండు నెలల క్రితం గోదా వరిఖని రాంనగర్‌కు చెందిన చొప్పరి సదానందం అనే యువకునికి కాళ్లు వాపు రావడంతో స్థానిక ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించగా రెండు కిడ్నీలు ఫెయిల్ అయ్యాయని వైద్యులు తెలిపారు. కొద్ది రోజులు హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. వారానికి రెండు రోజులు డయాలసిస్ చేయాల్సి రావడంతో సదానందం గోదావరిఖనిలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి చికిత్స చేయించుకోవడానికి రాగా పడకలు ఖాళీ లేకపోవడంతో మంథని జనరల్ ఆసుపత్రికి వెళ్లాలని వైద్యులు సూచించారు. అక్కడ కూడా బెడ్లు లేకపోవడంతో పెద్దపల్లికి వెళ్లాలని వైద్యులు సూచించడంతో అక్కడి నుంచి పెద్దపల్లి వెళ్లాడు.

అక్కడ కూడా డయాలసిస్ చేయడం కుదరదని వైద్యులు చెప్పడంతో ఇంటికి వచ్చిన సదానందం రెండు రోజులకే మృతి చెందాడు. కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి మండలానికి చెందిన నారాయణ అనే వృద్ధుడు మంచి ర్యాలలో డయాలసిస్ కేంద్రానికి రాగా అక్కడ ఖాళీ లేకపోవడంతో గోదావరిఖని జనరల్ ఆసుపత్రికి వచ్చాడు. అక్కడ కూడా బెడ్లు దొరకకపోవడంతో పెద్దపల్లికి వెళ్లాలని సూచించడంతో చివరికి కరీంనగర్ ప్రైవేట్ ఆసుపత్రిలో చేయించుకున్నాడు.



పెరిగిన కిడ్నీ బాధితులు

రాజశేఖర్‌రెడ్డి, సూపరింటెండెంట్, మంథని

వాతావరణ కాలుష్యం, మితి మీరిన ఆహారం, నీటి కాలు ష్యంతో కిడ్నీ బాధితుల సంఖ్య పెరుగుతుంది. వందలో సుమా రు 40మంది బార్డర్ లైన్‌లో మధుమేహ వ్యాధికి గురవుతున్నారు. కొందరు షుగర్, బీపీ ఉన్న వారికి కిడ్నీలపై ప్రభావం చూపడంతోపాటు మితిమీరిన ఆహారం తీసుకోవడం, సరైన నిద్రలేకపోవడం, నిత్యం మానసిక ఒత్తిడికి గురి కావడంతో కిడ్నీ వ్యాధుల బారిన పడుతున్నారు. ఆహార అలవాట్లను నియంత్రించుకోవాలి. రోజూ వ్యాయామం చేయాలి. యోగా, నడకపై దృష్టి పెట్టాలి.



డయాలసిస్ సెంటర్‌లో చికిత్స పొందుతున్న రోగులు

ఉపాధ్యాయ పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలి

డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సత్యనారాయణ

గంభీరావుపేట, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : ఉపాధ్యాయులకు సంబంధించి ఏడాదిగా పెండింగ్‌లో ఉన్న అన్ని బిల్లులను ప్రభుత్వం విడుదల చేయాలని డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఎర్ర సత్యనారాయణ డిమాండ్ చేశారు. గంభీరావుపేట మండల కేంద్రంలో డీటీఎఫ్ సభ్యత్వ నమోదులో భాగంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సత్యనారాయణ మాట్లాడారు. మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు, జీపీఎఫ్ పార్ట్ ఫైనల్‌లోన్లు, టీజీఐఎల్‌సీలోన్లు, రిటైర్మెంట్ బెనిఫిట్‌లతో పాటు పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం జరుగుతున్న ప్రమోషన్లలో మొదట గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులను బదిలీ చేసి, తరువాత ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. పీఎస్ హెచ్‌ఎం ప్రమోషన్లలో బీఈడీ, డీఈడీలలో కామన్ సీనియార్టీ ఆధారంగా ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ మండల అధ్యక్షుడు శీల కుమార్, మండల ప్రధాన కార్యదర్శి దోసల మధు, డీటీఎఫ్ జిల్లా కౌన్సిలర్లు కుమ్మరవేణి శ్రీనివాస్, ఎం దేవేంద్రం, కార్యదర్శులు శ్రీకాంత్‌రెడ్డి, చీకట్ల రాజు, సభ్యులు శ్రీశైలం ఉన్నారు.

మాల కులస్థులకు ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి

ఇల్లందకుంట, జూలై 8 (ఆంధ్రజ్యోతి): మాల కులస్థులకు హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి మాదాసు మొగిలి అన్నారు. మంగళవారం ఇల్లంద కుంట పోలీస్‌స్టేషన్లో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కన్నమదాసు తల భాగంలో కౌశిక్‌రెడ్డి తల ఫొటో పెట్టి మాల కన్నమదాసును, మాలలను అవమానపరుస్తూ, మనోభావాలను దెబ్బతీసే విధంగా సోషల్ మీడియాలో పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వెంటనే ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా శీత్లా భవాని వేడుకలు



పెగడపల్లిలో నిర్వహించిన వేడుకల్లో గిరిజన మహిళలు

పెగడపల్లి, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : పెగడపల్లి మండలంలోని ఏడుమోటలపల్లి తండాలో మంగళవారం శీత్లా భవాని వేడుకలు ఘనంగా నిర్వహించారు. వర్షాకాలంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని గిరిజన మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవినాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తిరుపతి నాయక్, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

● **వీర్నపల్లి** : మండలంలోని తండాల్లో శీత్లా భవాని వేడుకలు ఘనంగా నిర్వహించారు. నైవేద్యాలు, మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి గద్దెల వద్ద గిరిజనులు సాంప్రదాయ దుస్తుల్లో నృత్యాలు చేశారు. బంజార సంఘం జిల్లా అధ్యక్షుడు గుగులోతు సురేష్ నాయక్ పాల్గొన్నారు. బాబాయిచెర్వు తండాలో జరిగిన వేడుకల్లో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేషాద్రి, ఎంపీడీవో అబ్దుల్ వాజీద్, ఏపీవో శ్రీహరితో కలిసి పాల్గొన్నారు. అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. గిరిజనులు నృత్యాలతో వారికి స్వాగతం పలికారు.



వీర్నపల్లి పూజలు నిర్వహిస్తున్న గిరిజన నాయకులు

ముంపు గ్రామాల సమస్యలకు శాశ్వత పరిష్కారం

- కొత్త సంవత్సరంలోగా ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలి
- 847 మంది నిర్వాసితులకు ఇందిరమ్మ ఇళ్ల పత్రాల పంపిణీ
- వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, రాజన్న సిరిసిల్ల కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

వేములవాడ టౌన్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): మిడ్ మానేరు రిజర్వాయర్ ముంపు గ్రామల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ మండలం అగ్రహారం శ్రీకన్వెన్షన్‌లో మంగళవారం కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాతో కలిసి నిర్వసితులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ మిడ్ మానేరు రిజర్వాయర్‌లో ముంపునకు గురైన నిర్వాసితులు ఇళ్లు కట్టుకోకుండా ఖాళీ ప్లాట్స్ ఉన్న వారికి స్పెషల్ కోటా కింద 847 మంది నిర్వసితులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇళ్ల మొదటి విడతలో మంజూరు చేశామని, వీటితో వేములవాడ నియోజకవర్గానికి కేటాయించిన 3500 ఇందిరమ్మ ఇళ్లను ఇప్పటికే పంపిణీ చేశామని, స్పెషల్ కోటా కింద మిడ్ మానేరు నిర్వసితలుకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామన్నారు.

మరో 3 వేల ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులు పెండింగ్‌లో విచారణలో ఉన్నాయని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, త్వరలో మిగిలిన వారికి తప్పని సరిగా మంజూరు చేస్తామన్నారు. అర్బన్ మండలంలో ముంపు గ్రామాల నిర్వాసితులకు తప్పనిసరిగా ఇళ్లు మంజూరు అవుతాయన్నారు. నిర్వాసితులకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. దశంలో ఎక్కడ కూడా పేదలకు ఇంటి నిర్మాణం కోసం రూ. 5 లక్షలు ఇవ్వడం లేదని, రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలోనే సాధ్యమైందని వివరించారు. రూ.76కోట్లతో రాజన్న ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, ఈ పనులకు సంబంధించిన టెండర్ల ప్రక్రియ ప్రస్తుతం జరుగుతుందన్నారు. ధనిక రాష్ట్రం తెలంగాణను గత పాలకులు అప్పుల కుప్పగా మార్చి ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారని ధ్వజమెత్తారు.

ఆర్థికంగా రాష్ట్రం ఇబ్బందులు పడుతున్నప్పటికీ గత పాలకుల హయాంలో ప్రారంభించిన పథకాలను కొనసాగిస్తూనే ఎన్నికల సమయంలో ఇచ్చిన మేరకు ఒక్కో హామీ అమలు చేస్తున్నామన్నారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక కృషితో స్టేట్ రిజర్వు బ్యాంకు నుంచి మొదటిసారిగా 5 వేల ఇందిరమ్మ ఇళ్లను ఇప్పించారన్నారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశల్లో రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం 400 నుంచి 600 చదరపు గజాలలోపు మాత్రమే నిర్మించాలన్నారు. తల్లిదండ్రులు చనిపోయిన పిల్లలకు ఇళ్లు వచ్చేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పిల్లి కనుకయ్య తదితరులు ఉన్నారు.

ఘాట్‌రోడ్డు అపరిశుభ్రత



మల్యాల, జూలై 8 (ఆంధ్రజ్యోతి): కొండగట్టు ఘాట్‌రోడ్డుకు ఇరువైపులా అపరిశుభ్రత దర్శనం ఇస్తోంది. ప్లాసిక్ కవర్లు, తాగి పడేసిన వాటర్ బాటిళ్ల తదితర వ్యర్థాలతో ఘాట్‌రోడ్డుపై నడిచి వెళ్లే భక్తులు ఇబ్బంది పడుతున్నారు. నిత్యం కొండపైన పదుల సంఖ్యలో షిఫ్ట్ పద్ధతిలో పారిశుధ్య సిబ్బంది విధులు నిర్వహిస్తున్నప్పటికీ ఘాట్‌రోడ్డు దిగువ నుంచి వైజంక్షన్ వరకు అపరిశుభ్రత కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.



కొండగట్టు ఘాట్‌రోడ్డు పక్కన ప్లాస్టిక్ వ్యర్థాలు

ముగిసిన పోలీస్ డ్యూటీ మీట్

విజేతలకు పతకాలు అందజేత



విజేతలతో కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం

కరీంనగర్ క్రైం, జూలై 8 (ఆంధ్రజ్యోతి): పోలీస్ కమిషనరేట్ కేంద్రంగా కరీంనగర్‌లో జరుగుతున్న రాజన్న జోన్-3 స్థాయి తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ మీట్ పోటీలు మంగళవారం ముగిశాయి. ఈ డ్యూటీ మీట్‌లో ప్రధానంగా ఆరు విభాగాల్లో పోటీలు నిర్వహించారు. అవి సైంటిఫిక్ ఎయిడ్స్ టు ఇన్వెస్టిగేషన్, యాంటీ సబాటేజ్ చెక్, కంప్యూటర్ అవేర్నెస్ కాంపిటీషన్, డాగ్ స్క్వాడ్ కాంపిటీషన్, పోలీస్ ఫొటోగ్రఫీ, పోలీస్ వీడియోగ్రఫీ. వీటిల్లో విజేతలుగా నిలిచిన వారిని ఎంపిక చేసి వరంగల్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి డ్యూటీ మీట్ పోటీలకు పంపించనున్నారు. ఈ పోటీల్లో మెదక్, సిద్ధిపేట, కామారెడ్డి జిల్లాల పోలీసులు పలు విభాగాల్లో పతకాలు సాధించారు.

విభాగాల వారీగా డ్యూటీ మీట్ పోటీల్లో విజేతలు:

- సైంటిఫిక్ ఎయిడ్స్ టు ఇన్వెస్టిగేషన్ విభాగంలో ఫోరెన్సిక్ సైన్స్ రాత పరీక్షలో కరీంనగర్ కమిషనరేట్ గం గాధర పోలీసుఠాణాలో పని చేస్తున్న ఎస్‌ఐ వంశీకృష్ణ బంగారు పతకం సాధించారు. శంకరపట్నం పోలీసు ఠాణా ఎస్‌ఐగా విధులు నిర్వహిస్తున్న శేఖర్‌రెడ్డి కాంస్య పతకం సాధించారు.

● క్రైమ్ ఇన్వెస్టిగేషన్ అండ్ క్రిమినల్ చట్టాల విభాగంలో కమిషనరేట్‌లో ఎస్‌ఐగా విధులు నిర్వహిస్తున్న జి నరేందర్‌రెడ్డి వెండి పతకం సాధించారు.

● మెడికల్ లీగల్ టెస్ట్ విభాగంలో కరీంనగర్ కమిషనరేట్ చొప్పదండి సీఐ ఏ ప్రదీప్‌కుమార్ బంగారు పతకం సాధించగా, గంగాధర పోలీసు ఠాణా ఎస్‌ఐగా విధులు నిర్వహిస్తున్న వంశీకృష్ణ కాంస్య పతకం సాధించారు.

● లిఫ్టింగ్ అండ్ ప్యాకింగ్ ఆఫ్ ఎగ్జిబిట్స్ పరీక్షలో కమిషనరేట్ చెందిన ఎస్‌ఐ యూనస్‌కు వెండి పతకం సాధించారు.

● ఫింగర్ ప్రింట్ సైన్స్‌లో కరీంనగర్ కమిషనరేట్‌కు చెందిన ఎస్‌ఐ యూనస్ గోల్డ్ మెడల్, కమిషనరేట్‌కు చెందిన ఎస్‌ఐ బి వంశీకృష్ణ బ్రాంజ్ మెడల్ సాధించారు.

● క్రైమ్ సీన్ ఫొటోగ్రఫీ పరీక్షలో కమిషనరేట్ ఎస్సై ఎస్‌ఐ యూనస్ వెండి పతకం, రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన ఎస్‌ఐ సీహెచ్ గణేష్ కాంస్య పతకాలను సాధించారు.

● పోలీస్ పోర్ట్రెట్ పరీక్షల్లో రాజన్న సిరిసిల్ల జిలాకు చెందిన పోలీస్ కానిస్టేబుల్ ప్రసన్న కుమార్ గోల్డ్ మెడల్ సాధించారు.

● యాంటీ సాబెటేజ్ చెక్‌లో గ్రౌండ్ సర్చ్‌లో కరీంనగర్ కమిషనరేట్‌కు చెందిన వి సంతోష్, వి వెంకటేష్ కానిస్టేబుల్ గోల్డ్ మెడల్ సాధించారు.

● రూమ్ సర్చ్‌లో రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన కానిస్టేబుళ్లు ఎం శ్రవణ్ కుమార్, జి కిరణ్ కుమార్‌లు బంగారు పతకం సాధించగా, కరీంనగర్ కమిషనరేట్‌కు చెందిన కానిస్టేబుళ్లు ఇ చంద్రమోహన్, బి కిరణ్ కుమార్ సిల్వర్ మెడల్ సాధించారు.

● వెహికల్ సెర్చ్‌లో కమిషనరేట్‌కు చెందిన ఎస్.ఎస్ శ్రీనివాస్, వీరాజులకు బ్రాంజ్ మెడల్స్ దక్కాయి.

● యాక్సెస్ కంట్రోల్‌లో కమిషనరేట్‌కు చెందిన పోలీస్ కానిస్టేబుల్ టి రమేష్, ఏ మహేష్‌లకు సిల్వర్ మెడల్ సాధించారు.

● డాగ్ స్క్వాడ్ కాంపిటీషన్‌లో రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన డాగ్ హ్యాండ్లర్, పోలీస్ కానిస్టేబుల్ జి శ్రీనివాస్ సిల్వర్ మెడల్ సాధించాడు.

● నార్కోటిక్‌లో కరీంనగర్ కమిషనరేట్ చెందిన ఏ శంకర్ సిల్వర్ మెడల్ సాధించారు.

● కంప్యూటర్ అవేర్నెస్ కాంపిటీషన్‌లో కంప్యూటర్ అవేర్నెస్, ఆబ్జెక్టివ్ టెస్ట్‌లో కరీంనగర్ కమిషనరేట్‌కు చెందిన పోలీస్ కానిస్టేబుల్ ఏం సతీష్ కుమార్ సిల్వర్ మెడల్ బ్రాంజ్ మెడల్ సాధించారు.

● ఆఫీస్ ఆటోమేషన్‌లో కరీంనగర్ కమిషనరేట్‌కు చెందిన జి అనిల్ కుమార్ సిల్వర్ మెడల్ సాధించారు.

● ప్రోగ్రామింగ్ ఎబిలిటీలో కరీంనగర్ కమిషనర్‌కు చెందిన ఫోరెన్సిక్ ల్యాబ్ కానిస్టేబుల్ జి సంతోష్ కుమార్ గోల్డ్ మెడల్ సాధించారు.

● పోలీస్ ఫొటోగ్రఫీ విభాగంలో కరీంనగర్ కమిషనరేట్‌కు చెందిన పోలీస్ కానిస్టేబుల్ మల్లేశం బ్రాంజ్ మెడల్ సాధించారు.

● క్రైమ్ సీన్ అబ్జర్వేషన్ విభాగం రాత, ప్రాక్టికల్ పరీక్ష పోటీలలో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో మహిళా పోలీసుఠాణాలో పనిచేస్తున్న పోలీస్ కానిస్టేబుల్ పి కిషోర్‌గౌడ్ గోల్డ్ మెడల్ సాధించగా, కమిషనరేట్‌లోని రూరల్ పోలీసు ఠాణాలో పని చేస్తున్న పోలీస్ కానిస్టేబుల్ ఎస్ రాజ్‌కుమార్‌కు సిల్వర్ మెడల్ సాధించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, అడిషనల్ డీసీపీ (ఏఆర్) భీం రావు, ఏసీపీలు విజయ్ కుమార్, వేణుగోపాల్ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పరిహారం అందలేదని రోడ్డుపై బైఠాయించిన రైతులు

శంకరపట్నం, జూలై 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కేశవపట్నం శివారులో జాతీయ రహదారి బైపాస్ రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు పరిహారం రాలేదని మంగళవారం బైపాస్ రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేశారు. ఈ సందర్భంగా రైతులు మ్యాకల కొంరయ్య, సముద్రాల చంద్రయ్య మాట్లాడుతూ కేశవపట్నం శివారులో సర్వే నంబర్ 73లో ఒక్కొక్కరికి 14 గుంటల చొప్పున మొత్తం 28 గుంటల భూమి ఎన్‌హెచ్-563 బైపాస్ రోడ్డు నిర్మాణంలో పోయిందన్నారు. రెండేళ్లు గడుస్తున్నా తమకు పరిహారం అందలేదని ఆవేదన చెందారు. ఇప్పటికే ఆ స్థలంలో రోడ్డు నిర్మాణం పూర్తయిందన్నారు. సంబంధిత శాఖాధికారుల చుట్టూ తిరిగిన ఫలితం లేదన్నారు. బైపాస్ రోడ్డుపై బైఠాయించి జాతీయ రహదారి నిర్మాణ సంస్థ వాహనాలను అడ్డుకున్నారు. సమాచారం తెలుసుకున్న తహసీల్దార్ సురేఖ సంఘటన స్థలానికి చేరుకొని రైతులతో మాట్లాడి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.



కేశవపట్నంలో రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేస్తున్న రైతులు

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి



మాట్లాడుతున్న డీపీఎం రవీందర్

ఎల్లారెడ్డిపేట, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : మహిళలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని డీపీఎం రవీందర్ అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ కార్యాలయంలో మహిళ సంఘాల సభ్యులకు ఇందిరా మహిళా శక్తి పథకంపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీపీఎం రవీందర్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. వ్యవసాయ, వ్యవసాయేతర అనుబంధ రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. వ్యాపార రంగాల్లో రాణించి పరిశ్రమలు నెలకొల్పే స్థాయికి చేరుకోవాలని రవీందర్ అన్నారు. అనంతరం పలువురు మహిళలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏపీఎం మల్లేశం, సీసీలు మంగ్యానాయక్, నాగరాజు, సుధాకర్, రమణ, దేవేందర్, పద్మ, మండల సమాఖ్య అధ్యక్షురాలు మౌనిక, మహిళలు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి...

వీర్నపల్లి, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని జీపి ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు న్యాత నర్సయ్య అన్నారు. వీర్నపల్లి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సమ్మె చేస్తున్నట్లు మంగళవారం నోటీసు స్థానిక ఎంపీడీవో అబ్దుల్ వాజీద్‌కు అందించారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల జీపి కార్మికులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

చందుర్తి, జూలై 8 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కేంద్రాలను చిన్నారులు, గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శంకరమ్మ అన్నారు. మండలంలోని మాల్యాల గ్రామంలో మంగళవారం అంగన్‌వాడీ కేంద్రంలో 3 నుంచి 5 ఏళ్లలోపు చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ మాట్లాడుతూ పిల్లల శరీరక, మానసిక ఎదుగుదలకు అంగన్‌వాడీ కేంద్రాలు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు అనిత, మంజుల, సంధ్య పాల్గొన్నారు.

బకాయిలు విడుదల చేయాలి..

కోనరావుపేట, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మనోజ్ కుమార్ డిమాండ్ చేశారు. కోనరావుపేట మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 8300 కోట్ల రూపాయలు స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయని అన్నారు. వాటిని వెంటనే ప్రభుత్వం విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని కోరారు. మండల కార్యదర్శి పిట్టల రాకేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు నవీన్, సాయి తేజ తదితరులు ఉన్నారు.

బీజేపీ మండల కార్యవర్గం

కొనరావుపేట, జూలై 8 (ఆంధ్రజ్యోతి): కోనరావుపేట మండల బీజేపీ కార్యవర్గాన్ని అధ్యక్షుడు మిర్యాల్‌కార్ బాలాజి, జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ఆధ్వర్యంలో మంగళవారం ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా ఎడ్ల సుధాకర్, ఎల్లా రాంరెడ్డి, చికటి మధు, చింతల పరరాములు, ప్రధానకార్యదర్శి బైరగోని సురేష్, దడిగే గంగయ్య, కార్యదర్శులు, ఇస్లావత్ దివ్య, ఇస్త్రారి ప్రవీన్, పాలకుర్తి శ్రీనివాస్, తోట్ల అరుణ, కోశాధికారి వేల్పుల తిరుపతి, సోషల్ మీడియా కన్వీనర్ ఎక్కల్‌దేవి జెలెందర్, 33మంది కార్యవర్గ సభ్యులను నియమించినట్లు తెలిపారు.

కాంగ్రెస్ నాయకుడిని పరామర్శించిన విప్

కొనరావుపేట, జూలై 8 (ఆంధ్రజ్యోతి): కోనరావుపేట మండలం ధర్మారం గ్రామ శాఖ అధ్యక్షుడు అతికం శ్రీనివాస్‌గౌడ్ తండ్రి ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మంగళవారం పరామర్శించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా, నాయకులు గొట్టే రుక్మిణీ, బోయిని దేవరాజు, డాక్టర్ దేవదాస్ ఉన్నారు.

దేశ వ్యాప్త కార్మిక సమ్మెను విజయవంతం చేయాలి

కోనరావుపేట, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : దేశవ్యాప్త కార్మిక సమ్మెను విజయవంతం చేయాలని ఐద్వా మండల అధ్యక్షురాలు జవాజి విమల కోరారు. కోనరావుపేటలో మంగళవారం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల చట్టాలను నిర్వీర్యం చేస్తుందని అన్నారు దీనికి వ్యతిరేకంగా బుధవారం జిల్లా కేంద్రంలో నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

దాడి చేసిన వ్యక్తిపై కేసు

చందుర్తి, జూలై 8 (ఆంధ్రజ్యోతి): ఒకరిపై దాడిచేసిన సంఘటనలో మరొకరిపై కేసు నమోదు చేసినట్లు చందుర్తి పోలీసులు మంగళవారం తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం రామన్నపేటకు చెందిన తిప్పని మహేందర్‌పై అదే గ్రామం చెందిన తిరుపతి అనే వ్యక్తి మండలంలోని ఎనగల్-మర్రిగడ్డ గ్రామాల మధ్య చందుర్తి చెందిన ఓ యువకులతో తనను పిలిపించుకొని చేతులు కట్టేసి, కర్రలతో దాడికి పాల్పడినట్లు మహేందర్ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు హెడ్ కానిస్టేబుల్ మల్లేశం తెలిపారు.

వివాహితను వేధిస్తున్న వ్యక్తిపై కేసు

చందుర్తి మండలం రామన్నపేట గ్రామం చెందిన వివాహితను ఫోన్ చేసి వేధిస్తున్న తిప్పని మహేందర్‌పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు మంగళవారం తెలిపారు. రామన్నపేటకు చెందిన మహేందర్ తనను ఫోన్ చేస్తూ వేధిస్తున్నాడని వివాహిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ మల్లేశం తెలిపారు.

గంభీరావుపేటలో మహంకాళి అమ్మవారి బోనాలు



బోనాలతో తరలివెళుతున్న మహిళలు..

గంభీరావుపేట, జూలై 8(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మహంకాళమ్మకు బోనాలు తీశారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు పచ్చగా పండాలని పిల్లలు, పెద్దలు ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని మొక్కుతూ బోనాలు సమర్పించారు. శివసత్తుల పూనకాలు పోతురాజుల విన్యాసాలు, యువకుల కేరింతలు డప్పుచప్పుళ్ల మధ్య అమ్మవారి బోనాల ఊరేగింపు సాగింది. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ యాదవ సంఘం అధ్యక్షుడు, కార్యవర్గం, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

యువకుడిపై కేసు నమోదు

చందుర్తి, జూలై 8 (ఆంధ్రజ్యోతి): ఓ వివాహితకు ఫోన్‌లో ఎస్ఎంఎస్ చేస్తూ వేధించిన తిమ్మాపూర్ గ్రామం చెందిన ఓ యువకుడిపై కేసు నమోదు చేసినట్లు చందుర్తి పోలీసులు మంగళవారం తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం తిమ్మాపూర్‌కు చెందిన కాపిల్ల మహేష్ అనే యువకుడు కరీంనగర్ మండలం మల్కాపూర్‌కు చెందిన ఓ వివాహితకు ఫోన్‌లో ఎస్ఎంఎస్‌లు చేస్తూ ఇబ్బందులు చేస్తున్నారని వివాహిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ మల్లేశం పేర్కొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య..

చందుర్తి, జూలై 8 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన లభిస్తుందని ప్రధానోపాధ్యాయులు జలంధర్‌రెడ్డి అన్నారు. మండలంలోని నర్సింగాపూర్ ప్రాథమిక పాఠశాలలో పేరెంట్స్, టీచర్స్ సమావేశం మంగళవారం జరిగింది. ఉపాధ్యాయులు అనిత, కర్ర శ్రీధర్, సంపతి రమేష్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గిరిజన తండాల్లో శీత్లా భవాని వేడుకలు



బుగ్గరాజేశ్వర తండాలో నైవేద్యాలతో వెళుతున్న మహిళలు, యువతులు



బడి తండాలో అమ్మవారికి నైవేద్యం తీసుకెళుతున్న యువతులు

ఎల్లారెడ్డిపేట, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతో పాటు బుగ్గరాజేశ్వరతండా, రాచర్ల గుండారం, బాకురుపల్లి తండా, రాచర్ల తిమ్మాపూర్, రాజన్నపేట, కిష్టునాయక్ తండా, అక్కపల్లి, అల్మాస్‌పూర్, దేవునిగుట్టతండా, గుంటపల్లిచెరువుతండా తదితర గిరిజన తండాల్లో మంగళవారం శీత్లా భవాని వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు జరిపి మొక్కులు చెల్లించుకున్నారు.

● చందుర్తి : మండలంలోని దేవునితండా, జలపతి తండాల్లో గిరిజనులు శీత్లాభవాని పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సెస్‌మాజీ చైర్మన్ అల్లాడి రమేష్, మాజీ జడ్పీటీసీ నాగం కుమార్, నాయకులు అది రవి, బోరుగాయ తిరుపతి, వట్టెంల కనకయ్య, అజ్మీరా రవి నాయక్, రవి నాయక్, పుల్సింగ్, భూక్యా సంతోష్, భుమేష్, రాజు, అజ్మీరా చంద్రు, బానోతు దీక్యా, రాజు, అజ్మీర రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

● గంభీరావుపేట : మండలంలోని జగదాంబ తండాలో శీత్లాభవాని అమ్మవారి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. పూజలు చేసి, నైవేద్యం సమర్పించారు.

● రుద్రంగి : మండలంలో దసరా నాయక్ తండ, మానాల చుట్టుపక్కల ఉన్న బడి తండా, దేగావత్ తండా, గైదిగుట్ట తండా, అడ్డబోర్ తండా, సర్పంచ్ తండా తదితర తండాల్లో శీత్లా భవాని వేడుకలను నిర్వహించారు. నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



దేవునితండాలో పాల్గొన్న సెస్ మాజీ చైర్మన్ రమేష్



బుగ్గరాజేశ్వర తండాలో పూజలు..



బాకురుపల్లితండాలో..

'రేషన్' ఆశలు

(5వ పేజీ తరువాయి)

పాటు చేర్పులు, మార్పుల దరఖాస్తులను కూడా పరిశీలన పూర్తిచేశారు. కొత్తగా 31992 దరఖాస్తుల ద్వారా 43097మంది లబ్ధిదారులను కార్డుల్లో చేర్చారు. కొత్త, పాత కార్డుల్లో చేర్చిన లబ్ధిదారులు 74615మంది ఉన్నారు.

1.77లక్షల పాత రేషన్ కార్డులు

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రస్తుతం లక్షా 77 వేల 851 రేషన్ కార్డులు ఉన్నాయి. ఇందులో ఆహార భద్రత కార్డులు 163900, అంత్యోదయ కార్డులు 137481, అన్నపూర్ణ కార్డులు 203ఉన్నాయి. కార్డుల పరిధిలో 5 లక్షల 35 వేల 920 మంది లబ్ధిదారులు ఉన్నారు. ఇందులో అంత్యోదయ కార్డుల్లో 37389 మంది, ఆహార భద్రత కార్డుల్లో 498324, అన్నపూర్ణ కార్డుల్లో 207 మంది లబ్ధిదారులు ఉన్నారు.

వైభవంగా పాదుక పట్టాభిషేకం

బోయినపల్లి, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : బోయినపల్లి మండలంలోని వరదవెల్లిలో గత 70 రోజులుగా రామాయణ ప్రవచనాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా చివరి రోజు శ్రీరామ పాదుక పట్టాభిషేక మహోత్సవం వైభవంగా నిర్వహించారు. శ్రీరామ పాదుకల ఊరేగింపులో గ్రామ మహిళలు తరలివచ్చి మంగళ హారతులతో స్వాగతం పలుకుతూ స్థానిక హనుమాన్ దేవాలయం కు చేరుకొని ఆలయ ఆవరణలో పట్టాభిషేక క్రతువు నిర్వహించారు. అనంతరం గ్రామస్థులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

రాజన్న, అంజన్న ఆలయాల అభివృద్ధే లక్ష్యం..

- భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఆది శ్రీనివాస్, కలెక్టర్

వేములవాడ కల్చరల్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారి ఆలయంతో పాటుగా అగ్రహారం హనుమాన్ ఆలయ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మండలంలోని అగ్రహారం హనుమాన్ ఆలయంలో కలెక్టర్ సందీప్‌కుమార్‌ఝాతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ఆవరణలోని మార్బుల్ ఫ్లోరింగ్ పనులకు శంకుస్థాపన చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు పలువురు మంత్రుల సహకారంతో రాజన్న ఆలయ అభివృద్ధికి శ్రీకారం చుట్టామని తెలిపారు. ఈనెల మూడవ వారంలో రూ. 76 కోట్ల పనులకు టెండర్ కానున్నట్లు తెలిపారు. కలెక్టర్ చొరవతోనే అంజన్న ఆలయ అభివృద్ధి పనులు ముందుకు సాగుతున్నాయని అభినందించారు. అంజన్న ఆలయ ఆవరణలో కళ్యాణ మండపం నిర్మాణానికి కృషి చేస్తామని హామీచ్చారు. అనంతరం కలెక్టర్ సందీప్‌కుమార్‌ఝా మాట్లాడుతూ ప్రభుత్వ విప్ సూచనల మేరకు అగ్రహారం అంజన్న ఆలయ అభివృద్ధి చేపడుతున్నామని అన్నారు. మార్బుల్ ఫ్లోరింగ్ పనులు 15 రోజుల్లో పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా సౌకర్యాలు కల్పిస్తామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాస్, అర్చకులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

బురదమయంగా రోడ్లు

- ఇబ్బందుల్లో ఆశిరెడ్డిపల్లి గ్రామస్థులు



ఆశిరెడ్డిపల్లిలో బురదమయంగా మారిన రోడ్డు

చందుర్తి, జూలై 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆశిరెడ్డిపల్లి నుంచి రామన్నపేటకు వేళ్లే రోడ్డు బురదమయంగా మారింది. ఇటీవల కురిసిన వర్షాలకు గ్రామం నుంచి సబ్‌స్టేషన్ వరకు పాటు రోడ్డు బురదమయంగా మారడంతో గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలోకి ద్విచక్ర వాహనాలు, ఆటోలు వెళ్లేందుకు కూడా ఇబ్బందిగా మారింది. కట్ట కింద నుంచి వెళ్లే రోడ్డులో అడుగు వేయాలంటేనే భయంగా ఉందని గ్రామస్థులు పేర్కొంటున్నారు. గ్రామంలోని పలు రోడ్లన్నీ బురదమయంగా మారడంతో పాటు నీరు నిల్వ ఉండడంతో దోమలు స్వైర విహారం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంటి పక్కన ఉన్న పరిసరాలు బురదమయంగా ఉండడంతో నీరు నిలిచి ఉండడంతో దోమలతో రోగాలు ప్రబలే అవకాశం, తాత్కాలికంగా రోడ్లను మొరం పోసి చదును చేయాలని కోరారు.

బురద రోడ్డుకు మరమ్మతు చేయాలి..

- చిర్రం తిరుపతి, చందుర్తి



చందుర్తి నుంచి ఆశిరెడ్డిపల్లి వెళ్లే రోడ్డు బురదమయంగా మారింది. ఆశిరెడ్డిపల్లి గ్రామం శివారులోని కట్టకింద ప్రాంతంలో రోడ్డు బురదమయంగా ఉండడంతో ద్విచక్ర వాహనాలు వెళ్లేందుకు ఇబ్బందులు పడవలసి వస్తుంది. అధికారులు బురద లేకుండా మరమ్మతు పనులు చేపట్టాలి.

వక్ఫ్‌బోర్డు చైర్మన్‌ను కలిసిన మైనార్టీ నేతలు

గంభీరావుపేట, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మెన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీని కాంగ్రెస్ ముస్లింమైనార్టీ నేతలు మంగళవారం హైదరాబాద్‌లో కలిశారు. ఉమ్మడినిజామాబాద్ జిల్లా ఇన్‌చార్జిగా అజ్మతుల్లా నియమితులైన సందర్భంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అజ్మతుల్లాను కలిసిన వారిలో మైనారిటీ నాయకులు యాసీన్, సఫీయోద్దీన్, నాసీర్ తదితరులు ఉన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి

మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



సమావేశంలో మాట్లాడుతున్న రసమయి బాలకిషన్

ఇల్లంతకుంట, జూలై 8 (ఆంధ్రజ్యోతి): అధికారం లేదని కార్యకర్తలు ఆందోళన చెందవద్దని,ప్రజల మధ్య ఉంటూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం బీఆర్ఎస్ అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయంలో గెలుపు ఓటములు సహజమన్నారు. కాంగ్రెస్ నాయకులు అనేక ఒత్తిడిలకు గురిచేస్తున్నారని, ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలిపారు. ప్రజలను, ప్రభుత్వ నిధులను దోచుకోవడమే కాంగ్రెస్ నాయకుల పనిగా మారిందన్నారు. మానకొండూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. ప్రారంభం కాని పనులను రద్దుచేసి అభివృద్ధి నిరోధకులుగా మారారని విమర్శించారు. ఈనెల 12న పొత్తూరు నుంచి గుండ్లపల్లె వరకు చేపట్టిన బైక్‌ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ర్యాలీ వాల్‌పోస్టరును ఆవిష్కరించారు. జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్దం వేణు, బీఆర్ఎస్ అధ్యక్షులు పల్లె నర్సింహ్మారెడ్డి, పాకాల మహిపాల్‌రెడ్డి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఓటరు నమోదును పకడ్బందీగా నిర్వహించాలి



మాట్లాడుతున్న ఆర్డీవో వెంకటేశ్వర్లు

ఎల్లారెడ్డిపేట, జూలై8 (ఆంధ్రజ్యోతి): గ్రామ స్థాయిలో బీఎల్‌వోలు ఓటరు నమోదును పకడ్బందీగా నిర్వహించాలని సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిషత్తు కార్యాలయంలో ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి మండలాల బీఎల్‌వోలకు జాతీయ శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలన్నారు. ఓటరు జాబితాలో తప్పుగా ఉన్న పేరు, ఇతర వివరాలను సవరించాలన్నారు. మృతులపేర్లను తొలగించడంతో పాటు నూతన ఓటర్లను నమోదు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. తహసీల్దార్లు సుజాత, మారుతిరెడ్డి, ముక్తర్‌పాషా, నాయబ్ తహసీల్దార్ అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.

విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

సిరిసిల్ల టౌన్, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : అంబులెన్స్ సిబ్బంది విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా 108అంబులెన్స్ ప్రోగాం మేనేజర్ జనార్ధన్ అన్నారు. మంగళవారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలోని 108, అమ్మఒడి 102, సంచార పశు వైద్యశాల, పార్థివ అంబులెన్స్ వాహనాలను ఉమ్మడిజిల్లా 108 అంబులెన్స్ ప్రోగాం మేనేజర్, జిల్లా మేనేజర్ అరుణ్‌కుమార్ తనిఖీ చేశారు. అంబులెన్స్ వాహనాల రికార్డులు, అత్యవసర సమయంలో ఉపయోగించే పరికరాలు, సిబ్బంది పనితీరును పరిశీలించారు. డాక్టర్ మనీషా, పారవిట్ ప్రవీణ్, కెప్టెన్ ద్యాగం నరేష్, హెల్పర్ ప్రశాంత్, 108 సిబ్బంది పెద్ది శ్రీనివాస్, జలగం సత్యసాగర్, వడ్నాల అనిల్‌కుమార్, కొమరి శెట్టి సతీష్, ప్రనయ్ తదితరులు ఉన్నారు.

ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు



సిరిసిల్లలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



తిప్పాపూర్‌లో నివాళులర్పిస్తున్న ఆది శ్రీనివాస్

సిరిసిల్ల టౌన్, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ జయంతి వేడుకలను కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. సిరిసిల్ల గాంధీచౌక్ వద్ద కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, నాయకులు కేక్‌కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గం కోకన్వీనర్ కనిమేని చక్రధర్‌రెడ్డి, టీపీసీసీ సభ్యుడు సంగీతం శ్రీనివాస్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, పీసీసీ మాజీ కార్యదర్శి గడ్డం నర్సయ్య, మాజీ కౌన్సిలర్లు యెల్లె లక్ష్మీనారాయణ, రాగుల జగన్, ఆడెపు చంద్రకళ, వేముల రవి, కుడికాల రవికుమార్, ఆడెపు ప్రభాకర్, సిరిసిల్ల అర్బన్ బ్యాంక్ మాజీ వైస్‌చైర్మన్ నీలి రవీందర్, మాజీ డైరెక్టర్ నేరెళ్ల శ్రీకాంత్‌గౌడ్, మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు బొప్ప దేవయ్య, పద్మశాలి పట్టణ అధ్యక్షుడు గోలి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

● వేములవాడ టౌన్ : వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ ఆర్టీసీ బస్టాండ్ ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ జయంతిని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, సాగరం వెంకటస్వామి తదితరులు ఉన్నారు.

● ఎల్లారెడ్డిపేట : మండల కేంద్రంతో పాటు రాచర్లగొల్లపల్లిలో జరిగిన వేడుకల్లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, లక్ష్మారెడ్డి, రాంరెడ్డి, గిరిధర్ రెడ్డి, సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

● చందుర్తి : మండలకేంద్రంలో జరిగిన వేడుకల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, మాజీ జడ్పీటీసీలు నాగం కుమార్. పోద్దుపోడుపు లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● గంభీరావుపేట : మండల కేంద్రంలో జరిగిన వేడుకల్లో కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు హమీద్, మల్యాల రాజవీర్, బంగ్ల రాజుగౌడ్ తదితరులు ఉన్నారు.

● ఇల్లంతకుంట : మండలంలో జరిగిన వేడుకల్లో మండలశాఖ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్‌రెడ్డి,పీసీసీ కోఆర్డీనేటర్ పాశం రాజేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ అయిలయ్య, పసుల వెంకటి, ప్యాక్స్ మాజీ చైర్మన్ ఐరెడ్డి మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● ముస్తాబాద్ : మండల కేంద్రంలోని వేడుకలు జరిగాయి. మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు, గుండెల్లి శ్రీనివాస్, కొండం రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● కోనరావుపేట : మండల కేంద్రంలో జరిగిన వేడుకల్లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఫి రోజ్‌పాషా, కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, నాలుక సత్యం, పల్లె రవీందర్‌రెడ్డి, కస్తూర్బా పాఠశాల ప్రత్యేక అధికారి ఇందిర తదితరులు పాల్గొన్నారు.

● రుద్రంగి : మండల కేంద్రంలో జరిగిన వేడుకల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తూమ్ జలపతి, సామ మోహన్ రెడ్డి, గట్ల మీనయ్య తదితరులు పాల్గొన్నారు.

● తంగళ్లపల్లి : మండల కేంద్రంలో మాజీ సీఎం వైఎస్ఆర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆరేపెల్లి బాలు, ఇట్టిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మునిగేల రాజు, భైరినేని రాము, లింగాల భూపతి తదితరులు పాల్గొన్నారు.

విద్యాలయం, అంగన్‌వాడీ కేంద్రంలో మరమ్మతులు..

తంగళ్లపల్లి, జూలై 8 (ఆంధ్రజ్యోతి): తంగళ్లపల్లి మండలం మండేపల్లి గ్రామంలోని విద్యాలయం, అంగన్‌వాడీ కేంద్రాల్లో జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఆదేశాల మేరకు మరమ్మతు పనులు పూర్తి చేశారు. ఇటీవల కలెక్టర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేందాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రంలో స్లాబ్ నుంచి నీరు కారుతుండడం, పాఠశాలలో వరండాల్లో గోడలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతుండడాన్ని కలెక్టర్ గుర్తించారు. సంబంధిత అధికారులను మరమ్మ తు పనులు చేయించాలని ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు పాఠశాల వరండాలో రూ. 22వేలతో గోడలు నిర్మించడంతో పాఠశాల నేమ్ బోర్డుకు మరమ్మతుల చేశారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రానికి రూ.20వేల వ్యయంతో స్లాబ్‌కు మరమ్మతులు చేయించారు.

కాగా, కలెక్టర్ సందర్శించడంతో సమస్యలు పరిష్కారం అవ్వడం పట్ల విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి : డీఎంహెచ్‌వో

కోనరావుపేట జూలై 8 (ఆంధ్రజ్యోతి): పరిసరాల పరిశుభ్రత పాటించాలని జిల్లా వైద్య అధికారి రజిత అన్నారు. కోనరావుపేట మండల కేంద్రంతో పాటు కనగర్తి గ్రామంలో డ్రై డే సందర్భంగా మంగళవారం సందర్శించారు. డాక్టర్ అనిత, ప్రోగ్రాం ఆఫీసర్, సీహెచ్‌వో బలచంద్రం, హెచ్ఈవో లింగం, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక అభివృద్ధి సాధించాలి

కోనరావుపేట, జూలై 8 (ఆంధ్రజ్యోతి): మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలని డీఆర్డీవో శేషాద్రి అన్నారు. కోనరావుపేట ఉషోదయ మండల సమాఖ్యలో ఇందిరా మహిళాశక్తి సంబరాల కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీడీ, ఏపీడీ శ్రీనివాస్, పీఎం రాకేష్ తదితరులు పాల్గొన్నారు.